సస్యరక్షణతోనే పంటల రక్షణ

- వర్షాల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా వ్యవసాయాధికారి అంజిప్రసాద్

లక్ష్మణచాంద: జిల్లాలో కురిసిన భారీవర్షాలకు కొన్ని పంటలు నీటమునిగాయి. అధిక నీటి నిల్వతో మొక్కలు కుళ్లిపోవడంతోపాటు తెగుళ్లు సోకే ప్రమాదం ఉంది. రైతులు సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపడితే పంటలు దెబ్బతినకుండా ఉంటాయని జిల్లా వ్యవసాయాధికారి(డీఏవో) అంజిప్రసాద్ పేర్కొన్నారు. వర్షాలు కురుస్తున్నందున పురుగు మందుల పిచికారీని తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలన్నారు. చీడపీడలు, తెగుళ్ల నుంచి పంటలను కాపాడుకునేందుకు డీఏవో పలు సూచనలు చేశారు.


అంజిప్రసాద్,డీఏవో
లక్ష్మణచాంద మండలం పీచరలో పత్తి చేనులో నిలిచిన వర్షం నీరు

వరిలో..
- పొలాల్లో వర్షాలకు అధికంగా నిలిచిన నీటిని బయటకు పంపించాలి. ప్రస్తుత వాతావరణంలో వరిని అగ్గితెగులు ఆశించే ప్రమాదం ఉంది. దీని నివారణకు ట్రైసైక్లోజోల్, మాకోజెబ్ 25గ్రా లేదా ఐసోప్రోతయోలిన్ 1.5 మి.లీ లేదా కాసుగామైసిన్ 2.5 మి.లీను లీటర్ నీటికి కలిపి పంటపై పిచికారీ చేయాలి.
- ముందస్తు నివారణ చర్యలో భాగంగా ఎకరాకు 10 కిలోల కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలను నాటిన 10 నుండి 15 రోజుల మధ్య చల్లుకోవడం ద్వారా కాండం తొలుచు పురుగు, ఉల్లికోడును నివారించుకోవచ్చు.

పత్తి..
- చేనులో నిలిచిన నీటిని తొలగించాలి. వర్షాలు తగ్గిన తర్వాత ఎకరాకు 25 కేజీల యూరియా, 10 కిలోల పోటాష్ ఎరువును మొక్కలకు ఏడు నుంచి పది సెంటిమీటర్ల దూరంలో వేసుకొని మట్టి కప్పాలి.
- అధిక వర్షాలకు రంగు మారిన మొక్కలకు 19:19:19 లేదా 13-045ను 5-10 గ్రాములు మొక్క వయసు బట్టి లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలి.
- వేరుకుళ్లు తెగులు నివారణకు 3గ్రాముల కాపర్-అక్సిక్లోరైడ్ లేదా కార్బండిజమ్ 1 గ్రా లేదా 2 గ్రా. కార్బండిజమ్, మ్యాంకోజెబ్ శిలీంధ్రనాశక మందును లీటరు నీటికి కలిపి నేల తడిచేలా వారంలో రెండుసార్లు పిచికారీ చేయాలి.
- నేల ఆరగానే అంతర కృషి చేయడం ద్వారా భూమిలో తేమ తగ్గి త్వరగా మొక్కలు కోలుకుంటాయి.
- పత్తిలో రసం పీల్చే పురుగులు గమనించిస్తే అవసరాన్ని బట్టి మోనోక్రోటోఫాస్ 1.6 మి. లీ లేదా ఫిప్రోనెల్ 2మి.లీ లేదా ఇమిడక్లోప్రిడ్ 0.25 మి.లీ లేదా ఏసిఫేట్ 1.5 గ్రాములను లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- పూత దశలో ఉన్న పత్తిలో గులాబీ పురుగును గుర్తించేందుకు ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలి. తొలిదశలో 1500 పీపీయం 5 మి.లీను లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- పత్తిలో బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులు గమనిస్తే కాపర్ ఆక్సిక్లోరైడ్ 30 గ్రా., 1 గ్రా ప్లాంటోమైసిన్ లేదా పోషమెసిన్ లేదా స్ట్రెప్టోసైక్లిన్, 10 లీటర్ల నీటికి కలిపి పంటపై పిచికారి చేయాలి.

మిరప..
- నారమడిలో నీరు నిలవకుండా చూసుకోవాలి. నారుకుళ్లు తెగులు నివారణకు, కాపర్ ఆక్సిక్లోరైడ్ 3గ్రా లేదా రిడోమిల్ 2.5 గ్రా, లీటర్ నీటికి కలిపి భూమి తడిచేలా పిచికారీ చేయాలి.
- మొక్కలు నాటిన చేనులో వేరుకుళ్లు తెగులును గుర్తిస్తే నివారణకు కాపర్ ఆక్సిక్లోరైడ్ 3గ్రా లేదా కాపర్ హైడ్రాక్సైడ్ 2.5 గ్రా లేదా కార్బండిజమ్1 గ్రా, లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- మొక్కలపై బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులు నివారణకు కాపర్ ఆక్సిక్లోరైడ్ 30 గ్రా, స్ట్రెప్టోసైక్లిన్ 1గ్రా, 10 లీటర్ల నీటికి కలిపి చేనులో పిచికారీ చేసుకోవాలి.
- మొక్కలు పసుపు రంగులోకి మారితే మొక్క వయసు బట్టి 13-0-45 లేదా 19-19-19, ఐదు నుంచి పది గ్రాములను లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేసుకోవాలి.

జిల్లాలో సాగవుతున్న పంటల వివరాలు

పంట పేరు	విస్తీర్ణం(ఎకరాల్లో)
పత్తి	1,68,000
వరి	1,35,000
మొక్కజొన్న	18,000
కంది	10,000
ఇతర పంటలు	1,000

మొక్కజొన్న..
- అధిక వర్షాలతో మొక్కజొన్నలో నేలలో భాస్వరం లోపం ఏర్పడి మొక్కలు ఊదా రంగులోకి మారే ప్రమాదం ఉంటుంది. వర్షాలు తగ్గిన తర్వాత ఐదు గ్రాములు 19-19-19, లేదా 20 గ్రాముల డీఏపీ ఎరువును లీటరు నీటికి కలిపి చేనుపై పిచికారీ చేయాలి.
- మోకాలు ఎత్తు దశలో ఉన్న చేనులో కిలో సున్నం, 9 కిలోల ఇసుకను కలిపి మొక్క సుడుల్లో వేసి కత్తెర పురుగును నివారించుకోవచ్చు.
- వర్షాలు తగ్గిన తర్వాత ఎకరాకు 25 కిలోల యూరియా, 10కిలోల పోటాష్ వేసుకోవాలి.

కంది..
- వీలైనంత త్వరగా చేనులో నిలిచిన నీటిని బయటకు పంపించాలి.
- ఎండుతెగులు నివారణకు 2 గ్రాముల మెటలాక్సిల్ మందును లీటరు నీటికి కలిపి నేల తడిచేలా పిచికారీ చేయాలి.

కూరగాయలు..
- టమాట, వంగ, బంతి పంటల నారుమళ్లలో నారుకుళ్లు లేదా నాటిన పొలంలో వేరుకుళ్లు తెగులు నివారణకు మూడు గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి నేల పూర్తిగా తడిచేలా పిచికారీ చేయాలి.
- ప్రస్తుత వాతావరణం కూరగాయల పంటల్లో ఆకుమచ్చ తెగులు సోకేందుకు అనుకూలం. తెగులు నివారణకు 1 గ్రా. కార్బెండజిమ్ లేదా 1 మి.లీ. ప్రోపికోనజోల్ మందును లీటరు నీటిలో కలిపి వారానికోసారి పిచికారీ చేయాలి.

క్లుప్తంగా

చేతి పంపునకు మరమ్మతులు


మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్..

నర్సాపూర్(జి): మండల కేంద్రంలోని 13వ వార్డులో చేతి పంపు పనిచేయక నీటి కోసం మహిళలు ఇబ్బందిపడుతున్నారు. దీనిపై ఈ నెల7న సాక్షిలో 'ఖాళీ బిందెలతో నిరసన' శీర్షికన వార్త ప్రచురితమైంది. స్పందించిన మండల ప్రత్యేకాధికారి తిరుపతిరెడ్డి చేతి పంపునకు సిబ్బందితో మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకొచ్చారు.

పీఆర్టీయూ టీఎస్ మండల కార్యవర్గం


కార్యవర్గాన్ని సన్మానిస్తున్న జిల్లా అధ్యక్షుడు

నర్సాపూర్(జి): పీఆర్టీయూ టీఎస్ మండల కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు టి.నరేంద్రబాబు, ప్రధాన కార్యదర్శి, బీవీ.రమణారావు ఆధ్వర్యంలో గురువారం నర్సాపూర్(జి)లో ఎన్నుకున్నారు. నర్సాపూర్(జి) మండల అధ్యక్షుడిగా గంగాచరణ్, ప్రధాన కార్యదర్శిగా ఆర్మూర్ రాజేశ్వర్, అసోసియేట్ అధ్యక్షుడిగా కె.గంగాధర్, ఉపాధ్యక్షుడిగా పూదరి శ్రీనివాస్, మహిళా ఉపాధ్యక్షురాలిగా పి.పావని ఎన్నికయ్యారు.

ఎంపీడీవోగా వెంకటరమేశ్



లోకేశ్వరం: నూతన ఎంపీడీవోగా వెంకటరమేశ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఈవోపీఆర్డీగా ఉన్న సోలమాన్‌రాజ్ ఎంపీడీవోగా కొంతకాలం పనిచేశారు. సూపరిటెండెంట్‌గా పని చేస్తున్న వెంకటరమేశ్‌ను ఎంపీడీవోగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మండల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని నూతన ఎంపీడీవో పేర్కొన్నారు. వారి వెంట ఈవోపీఆర్డీ సోలమాన్‌రాజ్ ఉన్నారు.

ఎంపీడీవోగా లింబాద్రి



కుంటాల: కుంటాల ఎంపీడీవోగా లింబాద్రి గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈయన సారంగాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పని చేసి పదోన్నతిపై కుంటాల వచ్చారు. ఇక్కడ ఎంపీవో రహీం ఇన్నిరోజులు ఇన్‌చార్జి ఎంపీడీవోగా వ్యవహరించారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం


సాయన్నను సన్మానిస్తున్న మిత్ర బృందం

లక్ష్మణచాంద: జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా కలెక్టర్ అభిలాష అభినవ్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న మండలంలోని పొట్టపెల్లి(కే)కి చెందిన పోతుగంటి సాయన్నను గురువారం గ్రామంలో సన్మానించారు. వడ్యాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1993-94లో సాయన్నతో పదో తరగతి చదివిన అతడి మిత్రులు శాలువాతో సన్మానించారు. బి.సాయన్న, జె.శ్రీనివాస్, జగన్మోహన్, షేక్ హుస్సేన్, లింగన్న, హంసలత, కె.శ్రీనివాస్, నాగభూషణ్, రాజాగౌడ్, గంగన్న, రవీందర్, ఎండీ బాబు పాల్గొన్నారు.

మద్యం స్వాధీనం

భైంసాటౌన్: పట్టణంలోని పిప్రి కాలనీలో ఓ మహిళ అక్రమంగా విక్రయిస్తున్న 4.6 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు పట్టణ సీఐ డి.రాజారెడ్డి తెలిపారు. ఏఎస్పీ అవినాశ్‌కుమార్ ఎక్సైజ్ సీఐ నజీర్‌హుస్సేన్, సిబ్బందితో కలిసి బుధవారం రాత్రి పట్టణంలోని దాబాలు, బెల్టు దుకాణాల్లో దాడులు నిర్వహించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తీసుకుంటామని సీఐ పేర్కొన్నారు.

గురుకులం తనిఖీ

ముధోల్: మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను గురువారం తహసీల్దార్ శ్రీకాంత్ తనిఖీ చేశారు. వంటగది పరిశీలించి చర్మవ్యాధులతో బాధపడుతున్న విద్యార్థులను అడిగి పలు వివరాలు తెలుసుకున్నారు. నాణ్యమైన వైద్యం, భోజనం అందించాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం జాతీయ రహదారి విస్తరణలో ఇళ్ల కోల్పోతున్న తరోడా, న్యూముధ్గల్, గ్రామాల్లో ల ప్రజలపై సర్వే నిర్వహించారు. తరోడాలో రోడ్డు విస్తరణలో కోల్పోతున్న ఇళ్లు, స్థలాల వివరాలను తెలుసుకున్నారు. సర్వేయర్ విలాస్, ఆర్ఐ నారాయణ్‌రావు, అరిపొద్దీన్ పాల్గొన్నారు.

ఆపదలోనే 100కు డయల్ చేయండి

నర్సాపూర్(జి): ప్రజలు అత్యవసర సమయం, ఆపదలోనే డయల్ 100కు కాల్ చేయాలని ఎస్సై హన్మాండ్లు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మద్యం మత్తులో 100కు డయల్ చేసి పోలీసుల సమయం వృథా చేయవద్దన్నారు. ఇలా చేస్తే ఆపదలో ఉన్నవారిని రక్షించడంలో ఆలస్యమై బాధితులకు ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉంటుందన్నారు. డయల్ 100ను దుర్వినియోగం చేసే వారిపై న్యూసెన్స్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

'ఏచూరి పోరాటం స్ఫూర్తిదాయకం'

ఖానాపూర్: సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యులు సీతారాం ఏచూరి పోరాటాలు స్ఫూర్తిదాయకమని బహుజన కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి పస్పుల వెంకన్న అన్నారు. సీతారాం ఏచూరి అకాల మరణం పట్ల ఓ ప్రకటనలో తీవ్ర విచారం వ్యక్తం చేశారు. వారి మృతి దేశ రాజకీయాలకు తీరని లోటన్నారు. జాతీయ స్థాయికి ఎదిగిన తెలుగువారిలో ఏచూరి ప్రస్థానం ప్రత్యేకమని పేర్కొన్నారు.

పాఠశాలకు టీవీ అందజేత


టీవీ అందిస్తున్న ఉపాధ్యాయుడు వేణు

దస్తురాబాద్: మండలంలోని పేర్కపల్లె ప్రాథమిక పాఠశాలకు గురువారం దస్తురాబాద్‌కు చెందిన ఉపాధ్యాయుడు కోట వేణు డిజిటల్ టీవీని విరాళంగా అందించారు. తమ కుమార్తె రవళి పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు డిజిటల్ పాఠాలు బోధించేందుకు టీవీ అందించినట్లు వేణు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకట్రాజం, ఉపాధ్యాయులు కొమురయ్య, సీఆర్పీలు తిరుపతి, జగన్ తదితరులు పాల్గొన్నారు.

మండపాల్లో కొనసాగుతున్న పూజలు

ఖానాపూర్: పట్టణంలోని శివాజీనగర్, ఇంద్రానగర్, చైతన్యయూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపాల వద్ద గురువారం భక్తులు కుంకుమపూజలు, అన్నదాన కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం, ఖానాపూర్ సీఐ సైదారావు, ఎస్సై లింబాద్రి, నాయకులు ఆకుల శ్రీనివాస్, కారింగుల సుమన్, బక్కశెట్టి కిశోర్, ద్యావత్ రాజేశ్వర్, వేల్పుల రమేశ్, పరిమి సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: మండలంలోని గ్రామాల్లో వినాయకుడి మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. పలుచోట్ల అన్నదానం ఏర్పాటు చేశారు.

కుంటాల: మండలంలోని ఆయా గ్రామాల్లో వినాయక నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. గురువారం మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

కర్ర వినాయకుడి సన్నిధిలో భక్తజనం

తానూరు: మండలంలోని భోసిలో నెలకొల్పిన వరసిద్ధి కర్ర వినాయకుడిని దర్శించుకునేందుకు భక్తులు గురువారం బారులు తీరారు. తెలంగాణతోపాటు మహారాష్ట్రలోని పలు గ్రామాల భక్తులు ప్రత్యేక వాహనాల్లో తరలిరావడంతో ఆలయం సందడిగా మారింది. పలువురు గ్రామాల భక్తులు పాదయాత్రగా వచ్చి పూజలు చేశారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట గ్రామానికి చెందిన రజిత అనే దివ్యాంగురాలితోపాటు పలువురు భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.


లక్ష్మణచాందలో పూజలు చేస్తున్న భక్తులు


తానూరు: హారతి కార్యక్రమంలో భక్తులు

నిర్మల్‌లో డీఎస్పీ పూజలు..

నిర్మల్‌టౌన్: పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో మట్టి వినాయకుడికి గురువారం నిర్మల్ డీఎస్పీ గంగారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు పాత్రికేయులు వారికి స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం అన్నదానంలో పాల్గొన్నారు. సోన్ సీఐ నవీన్‌కుమార్, ప్రెస్‌క్లబ్ సభ్యులు ఉన్నారు.


పూజలు చేస్తున్న డీఎస్పీ గంగారెడ్డి

పసుపు పంట పరిశీలన

సోన్: పసుపు పంటలో ఇనుపధాతు లోపం ఏర్పడి ఆకులు పాలిపోతున్నాయని.. రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని ఏవో జి.వినోద్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని గంజాల్ గ్రామంలో పసుపు పంటలను పరిశీలించి మాట్లాడారు. ఇనుపధాతు లోపం నివారణకు 10 లీటర్ల నీటిలో 50 గ్రాముల అన్నబేది, ఒక నిమ్మచెక్క రసం, జిగురు మందు కలిపి పిచికారీ చేయాలన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టినందున.. అంతర కృషి చేస్తే నేల ఆరుతుందని పేర్కొన్నారు. వ్యవసాయాధికారుల సూచనల మేరకు యూరియా, పోటాష్‌ను వేపపిండితో కలిపి చల్లుకోవాలని రైతులకు సూచించారు. ఏఈఓలు ఉమామహేశ్వరి, ప్రగతి, రైతు నవీన్ తదితరులు ఉన్నారు.


పంటను పరిశీలిస్తున్న అధికారులు

వైద్యశిబిరం

కడెం: మండలంలో పునరావాస గ్రామమైన రాంపూర్‌మైసంపేట్‌లో గురువారం నాన్ కమ్యూనికేబుల్ డీసీజేస్ వైద్యశిబిరం నిర్వహించారు. కడెం పీహెచ్‌సీ వైద్యాధికారి శివకుమార్ ఆదేశాల మేరకు 79 మందిని పరీక్షించారు. జ్వరం, బీపీ, రక్తహీనత, షుగర్‌తో బాధపడుతున్న వారికి మందులు పంపిణీ చేశారు. అనంతరం వ్యాధులపై అవగాహన కల్పించారు. రాజేందర్, హెచ్‌ఈవో వేణుగోపాల్, సిబ్బంది నిర్మల, మౌనిక, రాధ, జ్యోతి, రాజేశ్వర్, అమృత తదితరులున్నారు.

నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి

- ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ సత్యం

ఖానాపూర్: పట్టణంలోని గోదావరి తీరంలో ఆదివారం, మంగళవారం నిర్వహించే వినాయక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం అన్నారు. గురువారం స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు గోదావరి తీరంలో నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శివరాజ్, ఖానాపూర్ సీఐ సైదారావు, ఎస్సై లింబాద్రి, మున్సిపల్ కమిషనర్ మనోహర్, సురేశ్, శ్రీనివాస్, దయానంద్, లక్ష్మీపతి ఉన్నారు.

ఉత్సవాలను విజయవంతం చేద్దాం

నిమజ్జన ఉత్సవాలను సమష్టి సహకారంతో విజయవంతం చేద్దామని మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం, సీఐ సైదారావు, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు మంత్రరాజం అన్నారు. పట్టణంలోని వాసవిమాత ఆలయంలో హిందూ ఉత్సవసమితి సమావేశంలో వారు మాట్లాడారు. నిమజ్జనంలో ప్రమాదాలు జరగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎస్సై లింబాద్రి, మున్సిపల్ వైస్ చైర్మన్ కావలి సంతోష్, మాజీ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, పడాల రాజశేఖర్ తదితరులు ఉన్నారు.


ఏర్పాట్లు పరిశీలిస్తున్న చైర్మన్ సత్యం, పోలీసులు

సంక్షిప్త వార్తలు

క్షీరాభిషేకం

కుంటాల: కోఠి విశ్వవిద్యాలయానికి తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పేరు పెట్టడాన్ని హర్షిస్తూ రజకసంఘం, కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో చిట్యాల ఐలమ్మ ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకెట పోశెట్టి, పీఏసీఎస్ చైర్మన్ సట్ల గజ్జారాం, మాజీ సర్పంచ్ జుట్టు మహేందర్, గజ్జారాం, రమేశ్, భోజన్న, కాశీరాం సదాశివ్, శంకర్, దేవేందర్, ముత్యం, మహేశ్, గజేందర్ పాల్గొన్నారు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

లక్ష్మణచాంద: మండలంలోని పీచర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన దాసరి శంకర్‌ను ఘనంగా సన్మానించారు. ఎర్ర లింగమ్మ-రాజేశ్వర్‌రెడ్డి చారిటబుల్ ట్రస్ట్, పాఠశాల సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ ఎర్ర మచ్చేందర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు సాయికృష్ణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులతో సమావేశం

లక్ష్మణచాంద: ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ.. రిజిస్టర్లు, రికార్డులను సక్రమంగా నిర్వహించాలని మండల నోడల్ అధికారి అశోక్‌వర్మ అన్నారు. గురువారం మండలంలోని వడ్యాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండలంలోని పాఠశాలల స్థాయి సమావేశం నిర్వహించారు. బేస్ లైన్ టెస్ట్, నవంబర్‌లో నిర్వహించే నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే పరీక్ష విధివిధానాలపై ప్రధానోపాధ్యాయులకు అవగాహన కల్పించారు. విద్యాశాఖ సమన్వయకర్త నర్సయ్య పీచర, వడ్యాల్ పాఠశాలలను సందర్శించారు. మండలంలోని ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీ మహేందర్, సుధాకర్ పాల్గొన్నారు.

మహిళలు వ్యాపారవేత్తలుగా రాణించాలి

ఖానాపూర్: మహిళలు స్వయంశక్తితో ఎదిగి వ్యాపారవేత్తలుగా రాణించాలని తహసీల్దార్ శివరాజ్, ఖానాపూర్ సీఐ సైదారావు అన్నారు. గురువారం పట్టణంలోని బస్టాండ్ సమీపంలో కేనోపీ వస్తువులను మార్కెట్‌లో విడుదల చేశారు. మహిళలు తయారు చేసిన డిటర్జెంట్ పౌడర్ ఉపయోగకరంగా ఉందని వారు పేర్కొన్నారు. ఈడీఐఐ శిక్షణను సద్వినియోగం చేసుకుని వ్యాపారంలో రాణించడం అభినందనీయమన్నారు. ఎస్సై లింబాద్రి, శిక్షకులు దేవేందర్‌నాయక్, సీసీ రమేశ్ తదితరులున్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు

సోన్: మండలంలోని న్యూబొప్పారంలో గురువారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఆ పార్టీ నాయకులు గంగన్న, సాగర్, గంగారెడ్డి, భూమారెడ్డి, శ్రీనివాస్, బీజీ రెడ్డి, లింగారెడ్డి, సాయన్న, వరుణ్, రంజిత్ ఉన్నారు.

బస్‌పాస్‌ల పంపిణీ

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ భవనంలో నిర్మల్ డిపో ఆధ్వర్యంలో గురువారం దివ్యాంగులకు బస్‌పాస్ మేళా నిర్వహించారు. ఏడు మండలాలల్లోని దివ్యాంగులకు ఆర్టీసీ సిబ్బంది బస్‌పాసులు అందజేశారు. దరఖాస్తు సమయంలో సదరం సర్టిఫికెట్, ఆధార్ జిరాక్స్‌లు, పాస్‌ఫొటోలతోపాటు రూ.50 రుసుం చెల్లించాలని బస్‌పాస్ ఇన్‌చార్జి రమణ తెలిపారు. కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

ప్లాట్లు పరిశీలన

కుంటాల: గడువులోగా ప్లాట్ల క్రమబద్ధీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని డీఎల్పీవో సుదర్శన్ పేర్కొన్నారు. గురువారం కుంటాలలో ప్లాట్లను పరిశీలించారు. ఎల్ఆర్ఎస్-2020లో కొన్న ప్లాట్లను లేఅవుట్ చేసి ఆన్‌లైన్‌లో క్రోడికరించాలని కోరారు. ఎంపీవో ఎంఏ రహీం, రాజబాపు ఉన్నారు.

ప్రొసీడింగ్ అందజేత

లోకేశ్వరం: మండలంలోని కన్కపూర్ గ్రామం నుంచి మల్లన్న ఆలయం వరకు మట్టి రోడ్డు నిర్మించేందుకు రూ.1.50లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధుల ప్రొసీడింగ్ కాపీని గురువారం మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి భైంసాలోని కాంగ్రెస్ కార్యాలయంలో గ్రామస్తులకు అందజేశారు. నరేశ్, శేఖర్ రెడ్డి, నాయకులు వెంకటేశ్, భోజారెడ్డి, చిన్నయ్య, దేవేందర్, భూమన్న పాల్గొన్నారు.


ఎస్సైకి సన్మానం

కుంటాల: నూతన ఎస్సై సీహెచ్.భాస్కరాచారిని గురువారం మండలంలోని లింబా(కె) నాయకులు, ,గ్రామస్తులు పోలీస్ స్టేషన్‌లో సన్మానించారు. మాజీ ఎంపీటీసీలు గిరీశ్‌కుమార్, భోజన్న, నాయకులు శ్రీకర్‌రెడ్డి, రమేశ్‌రెడ్డి, రజనీకాంత్ తదితరులు ఉన్నారు.

ఆకట్టుకుంటున్న గణనాథులు


నిర్మల్‌లోని చింతకుంటవాడలో పూజలందుకుంటున్న భారీ లంబోదరుడు


బాగులవాడలో శివలింగానికి పూజలు చేస్తున్న బొజ్జ గణపయ్య


శివుడి వేషధారణలో చిట్టి వినాయకుడు


నిర్మల్ విశ్వకర్మ ఆలయంలో కర్ర వినాయకుడు

నిర్మల్‌చైన్‌గేట్: గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. మండపాల వద్ద యువత, మహిళలు ఆడుతూ పాడుతూ సందడి చేస్తున్నారు. నిర్మల్‌లో ప్రత్యేక థీమ్‌తో ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి.


గాంధీనగర్‌లో..